నేటి దినపత్రిక
# సూర్య
18 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
ఆదివారం | 23 మార్చి 2025 | పేజీలు 8

## ధాన్యం సేకరణలో రైతుల పట్ల ఎలాంటి వివక్ష చూపవద్దు

- విడవలూరు ధాన్య సేకరణ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ
- ప్రతి రైతుకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేస్తా..
- ధాన్య సేకరణకు సంబంధించిన ముఖ్యమంత్రి, పౌరసరఫరాల శాఖ మంత్రుల దృష్టికి తెచ్చాను
- ధాన్యం రవాణా చేసుకునేందుకు లారీల కొరత లేకుండా చూడండి
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



8లో

## మోడల్ స్కూల్‌గా వీఆర్ హైస్కూల్

- రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- వీఆర్ హైస్కూల్‌లో అభివృద్ధి పనులు పరిశీలించిన మంత్రి, మెప్మా ఎండీ, కలెక్టర్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు నగరంలో ఎంతో ఘనచరిత్ర గల వీఆర్ హైస్కూల్‌ను మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు. శనివారం మెప్మా ఎండీ తేజ్ భరత్, జిల్లా కలెక్టర్ ఆనంద్, మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో కలిసి మంత్రి వీఆర్ హైస్కూల్ ఆధునీకరణ పనులను పరిశీలించారు. పనులను వేగంగా పూర్తిచేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ నెల్లూరు నడిబొడ్డులో ఉన్న వీఆర్ కళాశాలలో గతంలో మూడు షిఫ్ట్‌లో ఇంటర్, డిగ్రీ తరగతులు జరిగేవని, 6500 మంది విద్యాబ్యాసం చేసేవారని గుర్తు చేశారు. వీఆర్ హైస్కూల్, కళాశాలలో తాను కూడా విద్యాభ్యాసం చేశానన్నారు. వీఆర్ కళాశాలలో లెక్చరర్‌గా ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దానని చెప్పారు. 2014-19లో

-మిగతా 2లో



## మిరప పంట.. రైతు కడుపు మంట !

ఆ మెట్ట రైతులు మిరప పంటను పండించేందుకు నడుం బిగించారు. దూరాబారం పోయి విత్తనాలు తెచ్చుకోవడం భారమవడంతో దళారులను ఆశ్రయించారు. ఆ దళారులు రైతులను నట్టేట ముంచేశారు. నకిలీ విత్తనాలు తెచ్చి రైతులకు అందజేయడంతో విత్తిన విత్తుతో సహా నిలువునా ఎండిపోవసాగింది. ఇంకేముంది పంటను వదిలివేయక తప్పలేదు. ఫలితంగా ఆ గ్రామంలో మిరప రైతులు అరకోటి రూపాయలు నష్టపోక తప్పలేదు. ఈ తంతు జరుగుతున్న సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడంతో దళారుల ఇష్టారాజ్యమైంది. ఈ పరిస్థితి జిల్లా సరిహద్దు మండలమైన మర్రిపాడు మండలంలోని కంపసముద్రం గ్రామంలో జరిగింది.

- వివరాల్లోకి వెళితే..

- కంపసముద్రంలో నకిలీ విత్తనాలు
- దళారుల మాయాజాలం
- రైతులకు అరకోటి నష్టం
- చూసీ చూడనట్లుగా అధికారులు

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :**

జిల్లా సరిహద్దు మండలమైన మర్రిపాడు మండలానికి ఎటువంటి జల వనరులు లేకపోయినప్పటికీ కొన్ని గ్రామాల్లో వరి పొందుతుండగా, మరికొన్ని గ్రామాల్లో ఆ పంట పండే పరిస్థితి లేదు. దీంతో రైతులు ప్రత్యామ్నాయ పంటగా మిరపను ఎంచుకొని సాగు చేయడం మొదలుపెట్టారు. ఈ నేపథ్యంలో దళారులు రైతులను మోసం చేయడం కూడా పరిపాటిగా మారింది. ఆ దళారుల మోసం ప్రస్తుత ఏడాది ఇట్టే బయటపడింది. మండల పరిధిలోని కంపసము ద్రం గ్రామంలో 30 నుంచి 40 ఎకరాలకు పైగా రైతులు మిరప పంటను ప్రస్తుత ఏడాది సాగు చేశారు. అయితే ఆ గ్రామంలో దళారులు మాటలు విని వారి వద్దనే విత్తనాలను కొనుగోలు

-మిగతా 2లో

## నెల్లూరు నగర సమగ్రాభివృద్ధికి కృషి

- అన్ని పెండింగ్ పనుల పూర్తికి సత్వర చర్యలు
- ఏప్రిల్ మొదటివారంలో పార్కుల ఆధునీకరణ పనులు పూర్తి
- మున్సిపల్ పాఠశాలల్లో ప్లే, జిమ్ ఎక్విప్‌మెంట్స్ ఏర్పాటు
- నగరంలో 6 ఏసీ బస్టాండ్లను త్వరలోనే ప్రారంభిస్తాం
- రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- నగరంలో పార్కులు, పాఠశాలలను పరిశీలించిన మంత్రి నారాయణ



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

గత ప్రభుత్వం పట్టించుకోకుండా వదిలేసిన అన్ని పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేసి నెల్లూరు నగర సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు. శనివారం తెల్లవారుజామున నెల్లూరు నగరంలో మంత్రి ఆకస్మికంగా పర్యటించారు. 9వ డివిజన్ నవాబుపేట, నజీర్‌తోట సమీపంలోని ఎఫ్‌సిఐ కాలనీలో పలు మున్సిపల్ పార్కులు, నవాబుపేట పత్తివారి ప్రాథమిక పాఠశాల, బీవీఎస్ హైస్కూల్, తడికల బజారులోని ప్రాథమిక పాఠశాల, పార్కు ఏర్పాటుకు స్థలం, రేబాల వారిధిలో శిథిలావస్థలో ఉన్న రేబాల చిన్నపిల్లల ఆసుపత్రి భవనాలను

- 2లో

## జల సంరక్షణ మనందరి బాధ్యత

- రైల్వే కోర్టు న్యాయమూర్తి వినోద్
- ప్రపంచ జల సంరక్షణ దినోత్సవం సందర్భంగా




**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరూ నీటిని తక్కువగా వినియోగించాలని రాబోయే తరాల వారికి ముప్పు వాటిల్లకుండా చూడాలని నెల్లూరు ప్రత్యేక రైల్వే కోర్టు న్యాయమూర్తి పాల మంగళం వినోద్ పేర్కొన్నారు. శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ యామిని ఆదేశాల మేరకు నెల్లూరు రూరల్ మండలం నారాయణరెడ్డిపేట బాపూజీ వృద్ధుల ఆశ్రమంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయమూర్తి వినోద్ పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుతం ప్రజలు నీటిని విరివిగా వాడుతున్నారని, అయితే ఇలాగే వాడితే

-మిగతా 2లో

# దోమలు నివారించండి : సీపీఎం




**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** గ్రామాల్లో పారిశుధ్యం నిర్వహణ సరిగా లేనందు వల్ల దోమలు విపరీతంగా పెరిగి పోయాయని వాటిని నివారించాలని సిపిఎం మండల నాయకులు చల్లకొలుసు మల్లికార్జున అన్నారు. శనివారం సిపిఎం పార్టీ ప్రజా చైతన్య యాత్రలో భాగంగా రేబాల, నాగమాంబపురం అరుంధతి వాడాలో ప్రజా చైతన్య యాత్రలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్రాగు నీటి కుళాయిల వద్ద మురికి పేరుకు పోయిం దని, డ్రైనేజీ కాలవల్లో కొద్ది నెలలుగా పూడిక దిగిపోవడంతో దుర్గంధం వెదజల్లు తుందని దీనివల్ల గ్రామాల్లో డెంగ్యూ, చికెన్ గున్యా వంటి ప్రాణాంతక వ్యాదులు ప్రబలే అవకాశం ఉందని, వెంటనే పారిశుధ్యం మెరుగుపరచాలని వారు కోరారు. రెండు సంవత్సరాలుగా పింఛన్లకు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని పది నెలలు కావస్తున్నా ఇప్పటివరకు వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పింఛన్లు మంజూరు చేయకపోవడంతో వారంతా ఎదురుచూస్తున్నారు. అర్హులైన అందరికీ ఇల్లు ఇళ్ల స్థలాలు ఇస్తామని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ నేటి కూడా పట్టించుకోకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని ప్రకటించి ఆరు నెలలకే 14 వేల కోట్ల రూపాయలు ప్రజలపై వారాలు వేసిందని, ప్రభుత్వ వెంటనే పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని అన్నారు. రేబాల శాఖ కార్యదర్శి విస్సా మునిస్వామి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం పని దినాలు పెంచాలన్నారు. కనీసం రోజుకి రూ.400 కూలి ఇవ్వాలని ఆయన కోరారు. జాబు కారులను వెంటనే మంజూరు చేయాలన్నారు కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి వారికి రుణ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు చిరమణ జానకిరామయ్య ఇందూరుపల్లి రమణయ్య, ఇందూరుపల్లి రామయ్య , చిరమన అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక



**ముత్తుకూరు, మేజర్ న్యూస్ :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు చేయించడంలో పారదర్శకత, రికార్డులు మెయింటినెన్స్ సక్రమంగా చేసినట్లు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ గంగాభవాని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో జరిగిన పనులపై 17వ సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని అధికారులు శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ తో పాటు ఎంపీడీవో నాగమణి, అధికారులు విజయలక్ష్మి, సతీష్ బాబు, వెంకటేష్ రెడ్డి, గాయత్రి దేవి, బుజ్జి, అడిషనల్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన పనుల పైన చేసిన ఆడిట్ నివేదికను అధికారుల సమక్షంలో ఆడిట్ బృందం గ్రామ పంచాయతీల వారీగా క్షేత్రస్థాయిలో తెలియజేసింది. గ్రామసభల వివరాలు, పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీరింగ్ విభాగంలో చేపట్టిన పనులు, అదే విధంగా సర్వ శిక్ష అభియాన్ ద్వారా చేపట్టిన పనులు, తదితర అంశాలతో పాటు నాణ్యత ప్రమాణాల పైన ఆడిట్ బృందం తగిన నివేదికను అధికారులకు తెలియజేస్తూ సభాముఖంగా చెప్పింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడారు. మండలంలో సుమారు 8 కోట్ల 72 లక్షల రూపాయలతో పనులు చేశామన్నారు. క్వాలిటీ నిబంధనలతో పనులు చేసినట్లు స్పష్టంగా నివేదిక చెప్పినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ గ్యారేజ్‌లో ప్రపంచ జల సంరక్షణా దినోత్సవం



**కావలి, మేజర్‌న్యూస్ :** పంచభూతాలలో ఒకటిగా భావించే నీటిని సంరక్షించుకోకపోతే మానవుల మనుగడకు ముప్పు ఏర్పడుతుందని ఎపియస్ ఆర్టీసీ కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం ఎపియస్ ఆర్టీసీ గ్యారేజ్‌లో ప్రపంచ జల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డియం శ్రీనివాసులు మాటాడుతూ.. ప్రతి వ్యక్తి నీటి పొదుపుగా వాడడం అలవాటు చేసుకోవాలని, వర్షపు నీటిని భూగర్భంలోకి వెళ్లేందుకు తగిన చర్యలు వ్యక్తిగతంగా చేపట్టాలని అన్నారు. ఆర్టీసీ గ్యారేజ్ నందు తక్కువ నీటితో బస్సులను శుభ్రపరచాలని, కొళాయిలను సకాలంలో కట్టివేయాలని, పైపులలో లీకేజీలను గమనించిన వెంటనే అరికట్టే చర్యలు తీసుకోవాలని వివరించారు. అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) కల్పనారెడ్డి మాట్లాడుతూ.. 1993వ సంవత్సరం నుండి ఐక్య రాజ్య సమితి సూచన మేరకు ప్రపంచ జల సంరక్షణ దినాన్ని జరుపుకుంటున్నామని, జలాన్ని ఎవరి పరిధిలో వారు సంరక్షించాలని, భవిష్యత్‌లో నీటి కోసం యుద్దాలు చేసే పరిస్థితి దాపురించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గ్యారేజ్ ఇంచార్జి యస్కె ఖాదర్ మొహిద్దీన్ మాట్లాడుతూ, నీటి సంరక్షణలో భాగంగా గ్యారేజ్ ఆవరణలో గ్యారేజ్ సిబ్బంది శ్రమదానంతో ఇంకుడు గుంటలు ఏర్పాటు చేయడంతో పాటు, విరివిగా మొక్కలు నాటి సంరక్షిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొండబిట్రగుంట బ్రహ్మోత్సవాలలో భక్తులకు అవసరమైన మేరకు బస్సులు నడిపి, అధిక ఆదాయం పొందినందుకు సిబ్బందికి అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) కల్పనా రెడ్డి సిబ్బందికి తేనీటి విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్‌వైజర్ రామకృష్ణ, స్టోర్ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, సెక్యూరిటీ అధికారి కెకె రావు, ఏడిసి రవిప్రకాష్, ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో (కేజీబీవీ) ప్రవేశాల కొరకు దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మమ్మ కోరారు. ఈ సందర్భంగా శనివారం ఆమె మాట్లాడుతూ ఇంటర్ బైపీసి గ్రూప్‌లో40 సీట్లు, 6వ తరగతిలో 40సీట్లు, 7వ తరగతిలో 1 సీటు, 8వ తరగతిలో 1 సీటు, పదో తరగతిలో 1 సీటు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. అలాగే ఈ నెల మార్చి 22వ,తేది నుండి ఏప్రిల్ 11వ తేదీలోపు ఏపీ కేజీబీవి.ఎపిసిఫ్ఎస్ఎస్.ఇన ద్వారా ఆన్లైన్‌లో మీ గ్రామ సచివాలయంలో గానీ, మీసేవ కేంద్రాలలో గాని దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసే సమయంలో విద్యార్థి పేరు, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, వివరాలు, కుల, ఆదాయ సర్టిఫికె ట్స్, రేషన్ కార్డుతో పాటు, పాస్ ఫోటో సమర్పించాలని కోరారు.

# 29న నెల్లూరు న్యాయవాద సంఘం వార్షికోత్సవం

## ముఖ్య అతిథిగా హైకోర్టు జస్టిస్ శ్రీనివాసులు రెడ్డి

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు న్యాయవాదుల సంఘం వార్షికోత్సవ వేడుకలు ఈనెల 29 శనివారం సాయంత్రం 6:30 నిమిషాలకు జిల్లా కోర్టు ప్రాంగణంలో జరుగుతాయని నెల్లూరు బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఉమామహేశ్వర్ రెడ్డి, సుందరయ్య యాదవ్ శనివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి జస్టిస్ కే శ్రీనివాసులు రెడ్డి హాజరవుతారని, విశిష్ట అతిథులుగా జిల్లా జడ్జి డాక్టర్ యామిని, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు వేనాటి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమానికి సీనియర్ న్యాయవాదులు ఎం రమేష్ బాబు, పి.శ్రీనివాసుల రెడ్డి, యు.శ్రీనివాసులు రెడ్డి, ఎస్‌విఎల్ వరప్రసాదరావు, అంకిరెడ్డి జనార్ధన్‌లు న్యాయమూర్తులకు న్యాయవాదులకు ఆతిథ్యం ఇస్తున్నారు. న్యాయవాదులందరూ పెద్ద ఎత్తున హాజరై వార్షికోత్సవ వేడుకలు విజయవంతం చేయాలని వారు కోరారు.

# ఇఫ్తియార్ విందుకు మాజీ మంత్రి కాకాణి

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు ముత్తుకూరు మండల కేంద్రానికి వస్తున్నట్లు పార్టీ కార్యాలయం శనివారం తెలిపింది. మండల కేంద్రం పెద్ద మసీదులో జరగనున్న ఇఫ్తియార్ విందు కార్యక్రమానికి హాజరవుతున్నట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలో ఆయనకు ఘన స్వాగతం పలుకుతామని ఎంపిటిసి సభ్యులు నవీద్ భాషా తెలియజేశారు.

# డ్రాప్ అవుట్ విద్యార్థులకు కౌన్సిలింగ్



**ఉదయగిరి మేజర్‌న్యూస్ :** డ్రాప్ అవుట్ విద్యార్థులను గుర్తించి పాఠశాలలో విద్యార్థులకు తల్లిదండ్రులకు శనివారం మండల విద్యాశాఖ అధికారి 2 తోట శ్రీనివాసులు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది సందర్భంగా ఆయన మాట్లాడుతూజిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పాఠశాలలో డ్రాప్ అవుట్ అయి ఉండి తిరిగి పాఠశాలకు వస్తున్న విద్యార్థులను డ్రాప్ అవుట్ బాక్స్ నుండి తీసివేసి తిరిగి పాఠశాల లాగిన్‌లో చేర్చుటలో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉదయగిరి నందు పాఠశాలకు వస్తున్న డ్రాప్ అవుట్ విద్యార్థులను పరిశీలించి డ్రాప్ అవుట్ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు మరియు ప్రధాన ఉపాధ్యాయులతో ఫోటోలు దిగి జిల్లా ఉన్నత అధికారులకు పంపడం జరిగింది.డ్రాపోట్ విద్యార్థులకు మరియు వారి తండ్రులకు విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు వచ్చే విధంగా కౌన్సిలింగ్ ఇచ్చి ప్రభుత్వం అందజేయుచున్న ఉచిత పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్ షూస్ మరియు మధ్యాహ్నబడి భోజనము, తల్లికి వందనం వంటి ఉచిత పథకాల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకేశవులు, సిఆర్ ఎంటి ఇనయతుల్లా పాల్గొన్నారు.

# ఫోక్సో చట్టంపై అవగాహన



**జలదంకి, మేజర్‌న్యూస్ :** శనివారం హైకోర్టు వారి ఆదేశాల మేరకు సీనియర్ సివిల్ జడ్జి పరిధిలో ఉన్న జలదంకి మండలంలో ఉన్న గ్రామ సచివాలయంలో మండల న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో ఫోక్సో చట్టంపై ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, స్థానిక మహిళలకు అవగాహన కల్పించారు. అలాగే మహిళలకు ఉన్న రక్షణ చట్టాలు- హక్కులు వంటి వాటిపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం సమాజంలో మహిళలపై హింసలు పెరిగిపోతున్నాయని, కావున మహిళలు తక్షణమే చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలి అని ముఖ్య అతిథులుగా హాజరైన కావలి మండల లోక్ అదాలత్ చైర్మన్ యం.శోభ అక్కడకు హాజరైన ఆశావర్కర్లు, పొదుపు లీడర్స్‌కు వివారించారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ మెంబర్ సాయి ప్రసాద్, లోక్ అదాలత్ మెంబర్ మాల కొండారెడ్డి, ఏయస్‌ఐ. సుబ్బారావు, కానిస్టేబుల్ సింహాద్రి లోక్ అదాలత్ సిబ్బంది, పొదుపు లీడర్స్ కలిసి పాల్గొన్నారు.

# రిజర్వేషన్లను కాలరాస్తున్న కూటమి ప్రభుత్వం

## దళితులను అనగదొక్కుతున్న కోవూరు ఎమ్మెల్యే - ధ్వజమెత్తిన మాజీ డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు



**కొడవలూరు మేజర్ న్యూస్ :** దళితులను అణగదొక్కుతూ వారికి కేటాయించిన రిజర్వేషన్లను కూటమి ప్రభుత్వం కాల రాస్తుందని ఎందుకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వత్తాసు పలుకుతుందని డిసిఎం ఎస్ మాజీ చైర్మన్ వీరు చలపతిరావు ధ్వజమెత్తారు. కొడవలూరు మండ లంలోని నార్త్ రాజుపాలెంలో ఆయన అత్యధిక గృహంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. కోవూరు మార్కెటింగ్ చైర్మన్ పదవి దళితులకు ఇవ్వాల్సి ఉండగా దానిని సవరించి దళితులకు అన్యాయం చేస్తూ కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అగ్రవర్ణాలకు ఇవ్వడం దారుణమని ఆయన విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఆయన హయాంలో ఎస్టీలకు కూడా చైర్మన్ పదవిని ఇచ్చారని గుర్తు చేశారు. 2023లో రొటేషన్ పద్ధతులు కోవూరు మార్కెటిం గ్ చైర్మన్ పదవిని దళితులకు ఇవ్వాలని ప్రసన్న కుమార్ రెడ్డి అప్పటి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కూడా లేఖ రాసి దానిని దళితులకు ఇచ్చే విధం గా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. అయితే ప్రస్తుతం ఎమ్మెల్యే దళితుల రిజర్వేషన్లను కాలరాస్తూ దానిని సవరించి అగ్రకులాల వారికి ఇవ్వడం ఎంతవరకు సబని ప్రశ్నించారు. దీనిపై కూడా కూటమి ప్రభుత్వంలో ఉన్న దళితులు ప్రశ్నించాలని దళితులకు జరుగుతున్న అన్యా యాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి మన రిజర్వేషన్లను మనం దక్కిం చుకోవాలని కోరారు. అంతేకాకుండా ప్రస్తుత కోవూరు మార్కెటింగ్ ఏఎంసీ చైర్మన్ పదవికి రేసులో ఉన్న వ్యక్తి గతంలో దళితులను మోసం చేసిన వ్యక్తిని గుర్తు చేశారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు తీసు కొని ఆయన చలామణి అవుతున్నా డని అలాగే దళితులకు కేటాయించిన భూములు కూడా ఆయన స్వాధీనం చేసుకుని అనుభవిస్తున్నారని విమర్శించారు. ఇలాంటి వ్యక్తికి చైర్మన్ పదవి ఇవ్వాలని మద్దతు ఇచ్చిన కోవూరు ఎమ్మెల్యే దళితులను అణగదొక్కుతు న్నారని గుర్తు చేశారు. దళితుల కండగా నిలబడింది కేవలం వైఎస్ఆర్సిపి అని గుర్తు చేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు నిరంజన్ బాబురెడ్డి, అచ్యుత రెడ్డి, ఉదయభాస్కర్, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు "కంచి" ట్రస్ట్ ఆర్థిక సాయం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఇటీవల మృతిచెందిన రెండు కుటుంబాలవారికి 10వేల రూపాయల వంతున 20 వేల రూపాయలను శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి శనివారం అందజేశారు. నిత్యాన్నదాతగా, అనేక సామాజిక సేవా కార్యక్రమాల ప్రదాతగా ఉన్న పరమేశ్వరరెడ్డి ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండేళ్ళక్రితం నిత్యాన్నదానాన్ని ప్రారంభించి అందుకుగాను దాదాపు 65లక్షల రూపాయలతో అధునాతన భవనాన్ని కూడా నిర్మించి రోజుకు ఆరేడు వందల మందికి అన్నదానం అన్ని రకాల కూరలతో అత్యంత రుచికరంగా అందిస్తున్నాన్న విషయం తెల్సిందే. దాంతోపాటు ఆత్మకూరు పట్టణవాసుల ప్రయోజనార్ధం ఒక శవయాత్రార థాన్ని తమ ట్రస్ట్ ద్వారా ఏర్పాటుచేశారు. ఐదు శవశీతలపేటికలను కూడా తమ ట్రస్ట్ ద్వారా సమకూర్చారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఎవరు మృతిచెందినా ఆ కుటుంబానికి మట్టిఖర్చులకోసం తమవంతుగా ట్రస్ట్ ద్వారా 10వేలరూపాయల వంతున ఆర్థికసాయమందిస్తున్నారు. టెన్త్‌లో ప్రతిభచూపి అధికమార్కులు సాధించిన విద్యార్థులకు 20వేలు, 15వేలు, 10 వేల రూపాయల వంతున ప్రోత్సాహక నగదుపారితోషికాలను అందజే స్తున్నారు. ఉత్తమ ఉపాధ్యాయులను గౌరవిస్తూ వారిని సన్మానిస్తున్నారు. నిత్యం వేలాదిమంది ప్రయాణీకులు వేచి ఉండే ఆత్మకూరులోని మున్సిపల్ బస్టాండు, నెల్లూరుపాళెం కూడలివద్ద త్రాగునీరు లేక అందరూ అలమటిస్తుండగా గమనించిన కంచి పరమేశ్వరరెడ్డి సత్వరమే స్పందించి నిత్యంత వేలాదిమంది ప్రయాణీకులకు శీతల తాగునీటిని అందిస్తున్నారు. ఆత్మకూరులో ఇటీవల మృతిచెందిన 9వ వార్డుకు చెందిన యడ్ల హాజరత్‌రెడ్డి, 13వవార్డుకు చెందిన జొన్నలగడ్డ శేఖర్‌ల కుటుంబాలను పరమేశ్వరరెడ్డి పరామర్శించి ఆయా కుటుంబాలకు 10వేల రూపాయల వంతున 20 వేల˜ూపాయలను అందజేశారు. ఆయా కుటుంబాలకు తాను అండగా ఉంటానని కూడా ఆయన భరోసా ఇచ్చారు. మృతిచెందిన అనేక పేదకుటుంబాల వారికి కంచి అందజేస్తున్న ఆర్థికసాయం ఎంతో వెసులు బాటుగా ఉంది. ఆయన దయార్థ్ర హృదయానికి అందరూ శతకోటి వందనాలు తెలుపుతున్నారు. ఇన్ని రకాలుగా సామాజికసేవలందిస్తున్న కంచి సేవలను సర్వత్రా కొనియాడుతూ ఆయనకు దైవబలం పెరగాలని, ఇంకా ఎన్నోరకాల సేవలు అందించాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు. సాయమందుకున్న మృతుల కుటుంబాలవారు పరమేశ్వరరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

## రైతులు సద్వినియోగం చేసుకోవాలి : తహసిల్దారు సుధీర్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రైతులు పండించిన ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, రైతులకు ప్రయోజనకరం గా ఉండేలా, గిట్టుబాటు లభించేలా చర్యలు తీసుకుందని ఆత్మకూరు తహశిల్దారు వి.సుధీర్ పేర్కొన్నారు. భారత ప్రభుత్వం నిర్ధేశించిన నాణ్యతా ప్రమాణాలకనుగుణంగా రైతులనుండి ధాన్యం కొనుగోలు చేసేలా నిర్ణయించారన్నారు. ఇ-పంట, ఇ-కెవైసి పూర్తియిన రైతులు తమ ధాన్యాన్ని విక్రయించుటకు సిద్ధమైన రైతులు నుండి మాత్రమే ధాన్యం కొనుగోలు చేస్తుందన్నా రు. ఆత్మకూరు మండలంలో 11 ధాన్యం కొను గోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటుచేసిందని, సొసైటీల ఆధ్వర్యంలో ఏర్పాటయ్యాయని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సూచనలమేరకు ధాన్యం కొనుగోలు చేసే ప్రతి రైతునుండి బయోమెట్రిక్ రైతుసేవా కేంద్రంలో వేయాలని, ధాన్యం వాహనంలో లోడింగ్ అయినప్పటినుండి మిల్లువద్ద అన్‌లోడింగ్ అయ్యేంతవరకు జిపిఎస్ పరికరం ద్వారా ట్రాక్ చేయబడుతుందని తహసి ల్దారు వివరించారు. ప్రభుత్వమే గోనెసంచులు, హమాలీ చార్జిలు భరిస్తుందని, ఒక వేళ రైతులు సమకూర్చుకుంటే ఆ మొత్తాన్ని ప్రభుత్వం చెల్లిస్తుందని సుధీర్ పేర్కొన్నారు. గ్రేడ్ఏరకం ధాన్యం పుట్టికి 19720రూపాయలుగా ప్రభుత్వం కనీస మద్దతు ధరగా నిర్ణయించిందని, సాధారణ రకం పుట్టికి 19550రూపాయలుగా నిర్ణయిం చిందని, నిర్ణీత నాణ్యతా ప్రమాణాల ప్రకారం ఆధరలకు తగ్గకుండా ధాన్యంను కొనుగోలు చేస్తా రని ఆయన వివరించారు. దళారుల మాటలు నమ్మి ప్రవేటు వ్యాపారులకు ధాన్యం విక్రయించి నష్టపోరాదని ఆయన సూచించారు. రైతులు ధాన్యం ప్రభుత్వంకు విక్రయించదలచిన తేదీ నుండి కూపన్‌ను రైతులకు అందజేస్తారని, ఫోన్‌ద్వారా సమాచారం ఇస్తారని తెలిపారు. రైతులకు ప్రయోజనకరంగా ఉన్న ప్రభుత్వ లక్ష్యం మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తహశిల్దారు సుధీర్ కోరారు.

## బైకును కారు ఢీ కొట్టిన ఘటనలో ఒకరు మృతి

**వరికుంటపాడు, మేజర్ న్యూస్ :** బైక్‌ను కారు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందారు. ఈ సంఘటన శనివారం వరికుంటపాడు సెంటర్లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పలనాడు జిల్లా కొరపాడు మండలానికి చెందిన కృపారావు, మేనల్లుడుతో కలిసి మరిపాడు మండలం పొంగూరు లో బంధువులను చూసి తిరిగి వచ్చే క్రమంలో దుత్తలూరు నుండి పామూరు వైపు వస్తుండగా అదే క్రమంలో అతివేగంగా వస్తున్న కారు బైకును ఢీకొట్టింది. ఒకరికి తీవ్ర గాయాలు గాక మరొకరు పరిస్థితి విషమంగా ఉండడంతో 108లో ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యంలోనే కృపారావు అనే వ్యక్తి మరణించినట్లు ఎస్సై రఘునాథ్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రఘునాథ్ తెలిపారు.

## అనుమానాస్పదంగా వైట్ కలర్ షిఫ్ట్ కారు కనిపిస్తే సమాచారం ఇవ్వండి



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరు పేట మండలంలో ఎక్కడైనా అనుమానస్పదంగా వైట్ కలర్ షిఫ్ట్ కారు కనిపిస్తే సమాచారం ఇవ్వా లని ఇందుకూరుపేట ఎస్సై నాగార్జున రెడ్డి కోరా రు. వైట్ కలర్ కారులో వచ్చి ఓ దుండగుడు పగటిపూట దొంగతనాలకు పాల్పడుతున్నాడని ఆయన తెలిపారు. ఆ వ్యక్తి ఉదయగిరి మరియు పామూరు ఏరియాలలో దొంగతనాలు చేసినట్లు ఎస్సై తెలియజేశారు. ఈ విషయాన్ని ఇందుకూరుపేట మండలం ప్రజలు గమనించి అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సూచించారు.

## పవర్ యూత్ స్వచ్ఛంధ సేవ సొసైటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**నెల్లూరు రూరల్, మేజర్ న్యూస్ :** అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలనే లక్ష్యంతో పవర్ యూత్ స్వచ్ఛంధ సేవ సొసైటీ సేవ కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగా పల్లెపాడుకి చెందిన దాసరి రమ్యశ్రీ పుట్టినరోజు పురస్కరించుకొని బుజబుజ నెల్లూరు వద్ద ఉన్న చిల్డ్రన్స్ హోమ్ అనాథ పిల్లలకు విశేషాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించి కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా రమ్యశ్రీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ.. ఇలాంటి పుట్టినరోజులు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని సొసైటీ వ్యవస్థాపకులు రమేష్ రాజు కోరారు. ఈ కార్యక్రమంలో సమస్త వ్యవస్థాపకులు కోగిలి రమేష్ రాజు ,అధ్యక్షులు ముని వెంకటసూర్య, సభ్యులు సురేష్, బాలాజీ, రాజా, సాయి, ధనలక్ష్మి, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మంచినీటి కేంద్రం ప్రారంభించిన కమీషనర్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో శ్రీ సాంబశివ చారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి తమ ట్రస్ట్ ద్వారా మున్సిపల్ పరిధిలోని నెల్లూరు-ముంబాయి జాతీయరహదారిపై నెల్లూరుపాళెం కూడలివద్ద శీతల తాగునీటి సరఫరా కేంద్రాన్ని శనివారం ఏర్పాటు చేయగా స్థానిక మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్ ప్రారంభించారు. ప్రయాణీకుల సౌకర్యార్థం మంచినీటిని పరమేశ్వరరెడ్డి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ గంగాప్ర సాద్ మాట్లాడుతూ నిత్యాన్నదాత, అనేక సామాజికసేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కంచి పరమేశ్వరరెడ్డి ఆత్మకూరుకు వరప్రసాదమని కొనియా డారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని మంచినీటి సరఫరా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మాదాల శ్రీనివాసులునాయుడు, బిజెపి సీనియర్ నాయకుడు కుడుముల సుధాకర్‌రెడ్డి, శ్రీసాంబశివ చారిటబుల్‌ట్రస్ట్ ప్రతినిధులు కె.వి.శేషారెడ్డి, మల్లవరపు జయేంద్ర ప్రసాద్‌రెడ్డి, తెలుగు భారతి సేవా సమితి ప్రతినిధులు ఏ.గోవిందరెడ్డి, బి.చిరువెళ్ళ మాజీ సర్పంచ్ కరేటి హజరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొండను తవ్వి..ఎలుకను పట్టారు..

## నామమాత్రంగా ఉపాధి హామీ పనుల్లో రికవరీ - చేతులు దులుపుకున్న అధికారులు



**విడవలూరు, మేజర్ న్యూస్ :** జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పనుల్లో జరిగిన అవినీతిని బయట తీసేందుకు శనివారం నిర్వహించిన సోషల్ ఆడిట్ గ్రామసభలు అధికారుల తీరు కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా మారింది. విడవలూరు మండలం ఎన్ఆర్ఈజీఎస్ మరియు పిఆర్ డిపార్ట్మెంట్ కు సంబంధించి 17వ రౌండ్ సోషల్ ఆడిట్లో భాగంగా 2023-24 సంవత్సరానికి సంబంధించిన 908 పనులకు గాను కూలీలకు 4,76,25,196, పనిముట్లలో 1, 03,32,625 ఖర్చు చేసిన మొత్తానికి సోషల్ ఆడిట్ను నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రామా పిడి గంగాభవాని మాట్లాడుతూ మండలంలోని అన్ని పంచాయతీలలో 2023 24వ సంవత్సరంలో జరిగిన జాతీయ ఉపాధి హామీ పనులలో ఆడిట్ నిర్వహించగా అందులో 26,767 రూపాయల రికవరీని గుర్తించామని తెలిపారు. దాదాపు 5 కోట్ల రూపాయలతో జరిగిన ఉపాదా హామీ పనులలో కేవలం 26 వేల రూపాయలు మాత్రమే రికవరీ గుర్తించటంపై సర్వత్ర విమర్శలకు తావిస్తోంది. ఈ ఆడిట్ ద్వారా అధికారుల తీరు కొండలు తవి ఎరిగిన పట్టినట్లుగా విమర్శలు ఇల్లు వెల్తాయి. సోషల్ ఆడిట్లో భాగంగా క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికార సిబ్బంది నామమాత్రంగానే ఆడిట్ నిర్వహించినట్లు స్థానికులు ఆరోపించారు. ఈ కారణంగానే రికవరీలో భారీ వ్యత్యాసం చూపించారని ఆరోపణలు వస్తున్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ఎం వెంకట్ రెడ్డి, డిస్ట్రిక్ట్ విజిలెన్స్ ఆఫీసర్ డ్వామా విజయలక్ష్మి, విడవలూరు ఎంపీడీవో టి నగేష్ కుమారి, పి ఓ అవులయ్య, డి ఆర్ పి ఎస్, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాహిత కార్యక్రమాలలో సంపన్నులు భాగస్వాములు కావాలి

- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహకారంతో పబ్లిక్, ప్రైవేటు
- భాగస్వామ్యంతో అభివృద్ధి పనులు మొదలు పెట్టాం
- బెజవాడ, దొడ్ల, మేనకూరు కుటుంబీకుల స్ఫూర్తితో సమాజాభివృద్ధిలో సంపన్నులు
- భాగస్వాములు కావాలి గ్రామసభలో ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్న్యూస్ :** ప్రభుత్వం కొత్తగా రూపొందించిన పి4 అనే ఈ డెవలప్మెంట్ మోడల్ను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహకారంతో బుచ్చి పట్టణంలో అమలు చేస్తున్నామన్నారు ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి. 3, 4 వ వార్డు పరిధిలోని ఇస్కపాళెం - 2 సచివాలయంలో నిర్వహించిన గ్రామసభలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పి4 అంటే పబ్లిక్, ప్రయివేట్, పీపుల్, పార్టిసిపేషన్ భాగస్వామ్యమన్నారు.బుచ్చి పట్టణంలోఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సహకారంతో పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యంతో ఇప్పటికే అభివృద్ధి పనులు మొదలు పెట్టామన్నారు. ప్రస్తుతం బుచ్చి పట్టణంలో జరుగుతున్న మార్కెట్ నిర్మాణం, డివైడర్ల మధ్య చెట్లు నాటిన కార్యక్రమంఇవన్నీ ఈ పి4 మాడల్లో భాగమేనన్నారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహకారంతో తేజు డెవలపర్స్ అనే ప్రయివేటు సంస్థ సహకారంతో కలిసి బుచ్చి పట్టణంలో ఆర్రెడీ మనం అమలు చేస్తున్నా మన్నారు. దశాబ్దాలకు ముందే దొడ్ల, బెజవాడ, మేనకూరు కుటుం బాలు తమ దాత్రుత్వాన్ని చాటుతూ ప్రజ లకు అవసరమైన ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. అభివృద్ధి కార్యక్రమాలలో ప్రభుత్వం భాగస్వామ్యంతో కలిసి పని చేయడానికి సంపన్నులు ముందుకు రావాలని చేయడానికి ముందుకు రావలసిందిగా ఛైర్పర్సన్ మోర్ల సుప్రజ మురళి పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో 3వ వార్డు కౌన్సిలర్ అందె ప్రత్యూష, పంచాయతీ సెక్రటరీ సికిందర్, స్థానిక టిడిపి నాయకులు రంజిత్ తో పాటు సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేయకండి : గట్టిగా హెచ్చరించిన కాకాణి



**వెంకటాచలం, మేజర్న్యూస్ :** నెల్లూరుజిల్లా వెంకటాచలం మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి డా. కాకాణి గోవర్ధన్ రెడ్డి కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గతేడాది వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో పుట్టి (850 కేజీలు) ధాన్యం ?25,000కి అమ్మడైతే, ఇప్పుడు కూటమి పాలనలో ధర రూ.16వేలకు పడిపోవడం రైతులకు మింగుడుపడని అంశమని, గిట్టుబాటు ధర లేక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆక్షేపించారు. ప్రజా ప్రతినిధులు ప్రకటనలకే పరిమితమై రైతులను పట్టించుకోవడం లేదని, దళారుల చేతిలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నా ప్రభుత్వం, అధికారులు చేతులెత్తేసి మౌనం వహించడం దారుణమని విమర్శించారు. గుంటూరు జిల్లాలో సోమిరెడ్డి నిర్వహించిన గొలగమూడి పర్యటనపై సెటైర్లు వేసిన ఆయన, "డ్రామాలు ఆపి, రైతులకు న్యాయం చేయండి!" అంటూ కూటమి నేతలను ఉద్దేశించి గట్టిగా హెచ్చరించారు. అధికారంలో లేకున్నా, బాధ్యత గల ప్రతిపక్షంగా రైతుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, మద్దతు ధర ఇప్పించేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. పోలీసుల దురుసు ప్రవర్తనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, "మా నాయకులను వేధించే అధికారులను వదలం! అన్యాయంగా వ్యవహరిస్తే న్యాయపరంగా పోరాడుతాం... అంటూ ఘాటుగా హెచ్చరించారు. "ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో అభివృద్ధిని గుర్తు చేసుకుంటూ, కూటమి ప్రభుత్వ అవినీతిని అసహ్యించుకుంటు న్నారు. ప్రజల సమస్యలపై పోరాడేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండండి!" అని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ వ్యాఖ్యలతో నెల్లూరు జిల్లాలో రాజకీయ వేడి మరింత పెరిగింది.

### ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో

# ఘనంగా టెక్నోఫెస్ట్ 2కె25

**బోగోలు, మేజర్న్యూస్ :** బోగోలు మండలం కడనూతల రామిరెడ్డి త్ సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం "టెక్నోఫెస్ట్ 2కె25" పేరుతో జాతీయ స్థాయిలో సాంకేతిక విద్యపై ఒక రోజు సింపోసియం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సింపోసిమ్ కి జాతీయస్థాయిలో దాదాపు 1000 పేపర్ల వరకు రాగా వాటిలో మెరిట్ పేపర్లను 200 వరకు బ్రాంచ్ వైస్ ఎంపిక చేసి వారిని ఆహ్వానించినట్లు తెలిపారు. బ్రాంచ్ ల వారిగా అత్యంత ప్రతిభ కనపర్చిన వారిని న్యాయ నిర్ణీతలు ఎంపిక చేసిన వాళ్లకు నగదు బహుమతి తో పాటు ప్రశంస పత్రాలను అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం వల్ల సాంకేతిక విద్యలో విద్యార్థిని విద్యార్థులు దాగివున్న సృజనాత్మకత చురుకుదనం వంటి ప్రతిభ వెలికి తీయుటకు తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓఆర్వి రమణారెడ్డి, టెక్నోఫెస్ట్ కన్వీనర్ డాక్టర్ దిలీప్ కుమార్ అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# మహిళల రక్షణకవచం 'శక్తి' యాప్

## మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ రామారావు



**నెల్లూరు క్రైమ్, మేజర్న్యూస్ :** మహిళల రక్షణ కవచంగా శక్తి యాప్ ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్క మహిళ , గృహిణులు, విద్యార్థినిలు, బాలికలు మొబైల్లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ఆపద సమయంలో పోలీస్ వారి తక్షణపు సహాయం పొందాలని నెల్లూరు మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ కే సిహెచ్ రామారావు తెలిపారు. శనివారం ఉదయం జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి రామారావు ఆధ్వర్యంలో పడుగుపాడులోని సుమ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ నందు విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మొబైల్లో శక్తి యాప్ను డౌన్లోడ్ చేసుకునే విధానం, దాని ఉపయోగాలు, బాల్య వివాహాలు, బాల కార్మిక, వెట్టిచాకిరీ వ్యవస్థలు, మానవ అక్రమ రవాణా, ఫోక్సో యాక్ట్, మాదకద్రవ్యాల నిషేధం, డయల్ 100, 112, 1098, 1930 అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ వెంకటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ వినోదిని, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఏఎస్ఐ వై.శ్రీహరి, సిబ్బంది కే. ప్రసాద్, టీవీఎస్. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## డైరీ పార్లర్ను ప్రారంభించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



**నెల్లూరు, మేజర్న్యూస్ :** నెల్లూరు చిన్న బజార్ సెంటర్ ఓల్డ్ ఏసీ మార్కెట్ కాంప్లెక్స్ లో నూతన డైరీ పార్లర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విజయ డైరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగా రెడ్డి తో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్పొరేటర్ జయలక్ష్మి నూతన డైరీ పార్లర్ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్లర్లో జరిగిన పూజా కార్యక్రమాల్లో పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని డైరీ పార్లర్ వ్యాపారం దిగ్విజయంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అక్కడకు విచ్చేసిన వైసిపి నేతలను ప్రతి ఒక్కరిని పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పేరుపేరునా పలకరించి. వారితో ఆప్యాయంగా మాట్లాడారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు వేలూరు ఉమామహేష్, ఉటుకూరు నాగార్జున, నీలి రాఘవరావు, కామాక్షి దేవి, గుంజి జయలక్ష్మి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు మజ్జిగ జయ కృష్ణారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ పెర్నెటి కోటేశ్వర రెడ్డి, యువజన విభాగం నాయకులు కిషన్, వైసిపి నాయకులు మహేష్ యాదవ్, బాల కృష్ణారెడ్డి, సింగంశెట్టి అశోక్, మీరా మొహిద్దీన్ స్థానిక వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### బార లోహాలతో కలుషితమైన నీటితో

# కిడ్నీ వ్యాధి మరణాలకు పాలకులే బాధ్యత వహించాలి

### డీఆర్వోకు వినతిపత్రం సమర్పించిన బిజెపి నమామిగంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్



**నెల్లూరు సిటీ, మేజర్ న్యూస్ :** ఉదయగిరి ఆత్మకూరు అసెంబ్లీల పరిధిలో 15 లక్షల మందికి త్రాగు నీటిని అందించే వెలుగొండ ప్రాజెక్టు సోమశిల హై లెవెల్ కెనాల్ లకు అవసరమైన నిధులు కేటాయించకపోవడంను నిరసిస్తూ బిజెపి నమామిగంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ ఉదయ భాస్కర్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 90 శాతం పూర్తయిన వెలుగొండ ప్రాజెక్టుకు ముంపు వాసుల పునరావాసానికి 2000 కోట్లు అవసరం అయితే 116 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. 2025 మార్చ్ నాటికి సోమశిల హై లెవెల్ కెనాల్ ద్వారా త్రాగు సాగునీరు అందిస్తామని జిల్లా మంత్రి రామనారాయణ రెడ్డి చెప్పారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా నిధులు కేటాయించలేదు. కడప, కర్నూల్, నెల్లూరు, చిత్తూరు జిల్లాల తెలుగు గంగ ప్రాజెక్టుకు 349 కోట్లు కేటాయించారు. అందులోనే సోమశిల స్పిల్వే, ఫ్లడ్ ఫ్లో కెనాల్, హై లెవెల్ కెనాల్ అధికారుల జీతభత్యాలు అన్నీ ఉన్నాయి. ఈ నిధులు దేనికి కేటాయిస్తారో అర్థం కావడం లేదు. ఉదయగిరి లాంటి మెట్ట ప్రాంతంలో శ్రీకృష్ణదేవరాయలు పాలన 554 సంవత్సరాల క్రితం వర్షాధార చెరువులు నిర్మించారు. ఇప్పటికీ ఆ చెరువుల మీదే మెట్ట ప్రాంత ప్రజల భవిష్యత్తు ఆధారపడి ఉంది. ఆ చెరువులలో నీటి లభ్యత లేక బోర్ల ద్వారా రైతులు సేద్యం చేస్తున్నారు. ఆ భూగర్భ జలాలలో ఫ్లోరైడ్ మెగ్నీషియం లాంటి భార లోహాల మిశ్రమం ఉండడంతో ఆ నీటి పంటల మూలంగా ఉదయగిరి చుట్టుపక్కల ప్రాంతాలలో కిడ్నీ వ్యాధులు నరాల బలహీనత చిన్న వయసులోనే వృద్ధాప్యం ఎముకలలో పట్టుత్వం లేకపోవడం లాంటి సమస్యలతో బాధలు అనుభవిస్తున్నారు. ప్రతి నాలుగైదు ఇళ్లలో ఒకరికి అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. ప్రతి నెల ఉచితలిస్తున్నాము సర్దుకుపోండి అనే పాలకుల వైఖరి మారాలి. ప్రజా ఆరోగ్యం పట్ల చిత్తశుద్ధి ఉంటే వెలుగొండ ప్రాజెక్టుకు హై లెవెల్ కెనాల్‌కు భారీగా స్థానిక ఎమ్మెల్యేలు నిధులు విడుదల చేయించాలని రమేష్ డిమాండ్ చేశారు కార్యక్రమంలో నరాల సుబ్బారెడ్డి, నాగలక్ష్మి, పద్మావతి, ఆది నారాయణ, నాగేంద్ర సింగ్, వెంకటసుబ్బయ్య, నారాయణ, కళ్ళు భాస్కర్, నీలి శెట్టి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫడ్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మంచినీటి దినోత్సవం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పర్స్ స్వచ్ఛందసేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక స్త్రీ శక్తి భవనంలో శనివారం అంతర్జాతీయ మంచినీటి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం సేవా సంస్థ డైరెక్టర్ పీవి రమణయ్య, ఏపీఎం ఖాజా రహమతుల్లాతో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1993 సంవత్సరం మార్చి 22వ తేదీ యూఎన్ జనరల్ అసెంబ్లీ చేసిన ఒక తీర్మానం ప్రకారం అంతర్జాతీయంగా నీటి దినోత్సవం జరుపుటకు, ప్రజలను చైతన్యవంతులుగా చేయటానికి ప్రపంచ దేశాలు దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం, మన భూమి మీద మూడు భాగాలు నీరు ఆవహించి ఉంది మనిషికి తాగటానికి మంచినీళ్లు దొరకని ప్రాంతాలు ఎన్నో ఉన్నాయి. ప్రపంచ నాగరికతలన్నీ నీటి పరివాహ ప్రాంతాలలో అభివృద్ధి చెందాయంటే ఆనాడు మానవుడు నిత్య జీవితానికి సాంఘిక సంస్కృత సాంఘిక సంస్కృతిక స్థితిగతులు కొలమానం ప్రకారం మానవుని సాంకేతిక ప్రక్రియ ద్వారా నిమిత్తము నీటిని వ్యాపారాలు చేశారు నాటికి 97శాతం నీరు సముద్రం పాలవుతుంది మానవునికి తాగునీటి అవసరాలకు జంతువులకు మూడు శాతం నీళ్లు పనికొస్తున్నాయి. నీరు మనిషికి జీవనాధారం, నీరు అన్నారు, ఏపీఎం ఖాజా రహమతుల్లా మాట్లాడుతూ.. బాటిల్ వాటర్ నీరు ప్రమాదకరమని దానిలో టీపి కొరకు యూరియా వాడతారని, దాని వల్ల ప్రతి ఒక్కరికి మోకాలు నొప్పి వస్తుంది, ప్రతి మనిషి రోజుకి ఐదు నుంచి ఏడు లీటర్లు నీళ్లు తాగాలని అప్పుడే ఆరోగ్యంగా ఉంటారని, చెక్ డాములు, ఇంకుడు గుంటలు కట్టడం ద్వారా నీరు నిలువ చేయవచ్చని భవిష్యత్తు తరాలకు నీళ్లు కావాలంటే ఇప్పుడిప్పుడే పొదుపు చేయాలని కోరారు. అనంతరం పాంప్లెట్లు విడుదల చేశారు. కార్యక్రమంలో పొదుపు అంగన్వాడీ సిబ్బంది కార్యకర్తలు, పాల్గొన్నారు.

# చిల్డ్రన్స్ పార్క్‌లో ఆర్గానిక్ జ్యూస్ ఉచిత పంపిణీ



**నెల్లూరు సిటీ, మేజర్ న్యూస్ :** జనతా వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్ .హెచ్ .ఆర్గానిక్ జ్యూస్ వారి సహకారంతో నగరంలోని చిల్డ్రన్స్ పార్కులో శనివారం ఉదయం 6 గంటలకు వ్యాయామకారులకు ఉచితంగా గోధుమ గడ్డి, గుమ్మడికాయ, క్యారెట్ బీట్రూట్, కీరదోస, కొత్తిమీర, పుదీనా, మునగ, కరివేపాకు, సొరకాయ, కాకరకాయ, బీరకాయ, టమోటో, ఉసిరికాయ, పాలకూర, కలబంద తదితర అన్ని రకాల ఆర్గానిక్ జ్యూసులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనతా వాకర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముక్కు రాధాకృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజలందరూ ఆరోగ్యంగా, అందంగా, దృఢంగా ఉండాలంటే కచ్చితంగా ఆర్గానిక్ ఉత్పత్తులనే వాడాలని, అందులో మరీ ముఖ్యంగా వ్యాయామకారులు, క్రీడాకారులు, వాకర్స్ బి.పి, షుగర్, గుండె జబ్బులు, క్యాన్సర్ మొదలగు దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారందరూ కూడా పొద్దున్నే పరగడుపున ఆర్గానిక్స్ జ్యూస్‌లను తాగాలని, మరీ ముఖ్యంగా గోధుమ గడ్డి జ్యూస్‌తో ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయని, మధుమేహాన్ని నియంత్రిస్తుందని, గ్యాస్ ట్రబుల్స్‌ని తగ్గిస్తుందని, కొత్త కణాల అభివృద్ధి జరుగుతుందని, రోగనిరోధక శక్తి అపారంగా పెరుగుతుందని, రక్తాన్ని శుద్ధి చేయడంలో నంబర్ వన్‌గా పని చేస్తుందని, స్త్రీల పి.సి.ఓడి సమస్యలను పూర్తిగా తగ్గిస్తుందని, విటమిన్ ఏ, సి , ఇ, బి12 సమృద్ధిగా లభిస్తుందని, హిమోగ్లోబిన్ పుష్కలంగా పెరుగుతుందని ఆయన తెలిపారు. కావున మనం అందరూ కూడా ఆర్గానిక్ ఉత్పత్తులను, ఆర్గానిక్ జ్యూసులను తప్పకుండా ఉపయోగించి ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలని జనతా వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటువంటి ప్రజల ఆరోగ్యానికి ఉపయోగపడే కార్యక్రమాలను కూడా అందరి సహకారంతో మునుముందు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో జనతా వాకర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శులు పోలిచెర్ల ఉదయ్ కుమార్, కాయల మధు, ప్రద్యుమ్నారెడ్డి, తులసి, ఆర్.హెచ్ ఆర్గానిక్ జ్యూస్ సంస్థ సిబ్బంది, వాకర్స్, వ్యాయామకారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ సహాయం అందించే చర్యలు తీసుకుంటాం

#### బిజెపి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు చచ్చాల ప్రసాద్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని దీన దయాళ్ నగర్ గిరిజన కాలనీలో ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన ప్రమాదంలో మాణికల సంజీవ మ్మ అనే గిరిజన మహిళ ఇల్లు పూర్తిగా దగ్ధమై ఇంటిలోని సామగ్రి సీలింగ్ ఫ్యాన్, ఫ్రిడ్జ్ గుడ్డలు, మంచాలు , వంట పాత్రలు పూర్తిగా పాడైపోయాయి. గిరిజన మహిళను పరామర్శించి ప్రభుత్వ సహాయం అందించే చర్యలు తీసుకుంటామని బిజెపి గిరిజన మోర్చా నెల్లూరు జిల్లా అధ్యక్షులు చచ్చాల ప్రసాద్ చెప్పారు. అదేవిధంగా జయ భారత్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ గురు ప్రసాద్ రెడ్‌క్రాస్ వారికి తెలియజేయగా, రెడ్ క్రాస్ యాజమాన్యం వంట పాత్రలు, వంట సరుకులు, టార్పాలిన్ అందించి సహాయం అందించారు. కార్యక్రమంలో పొట్లూరి శ్రీనివాసులు, శరవణ సాయి, రెడ్ క్రాస్ యాజమాన్యానికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

### ఎస్‌బివిఎస్ ప్రీమియర్ లీగ్ సీజన్-1 పోటీలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి నియోజకవర్గ స్థాయిలో రెండు మండలాల పరిధిలో ఈనెల 26 తేదీన ఈపూరు వెంకన్నపాలెం కేంద్రంగా ముత్తుకూరు, వెంకటాచలం మండల పరిధిలో క్రికెట్ క్రీడాకారులకు ఈనెల 26వ తేదీన ఈపూరు వెంకన్నపాలెం కేంద్రంగా చర్చి గ్రౌండ్ నందు ఎస్‌బివిఎస్ ప్రీమియర్ లీగ్ సీజన్-1 క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్ దుంపలు ఏడుకొండలు శనివారం మేజర్‌న్యూస్‌కు తెలియజేశారు. టోర్నమెంట్ పోటీలపై ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఆసక్తి కలిగిన క్రీడాకారులుపేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. మొబైల్ నెంబర్ 995983 9379 కు సంప్రదించాలని ఆర్గనైజర్ పేర్కొన్నారు. క్రీడాకారులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు ఆర్గనైజర్ పేర్కొన్నారు.

### గోడ పత్రిక ఆవిష్కరణ



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలంలోని పలు రకాల సర్వేలపై సచివాలయ సిబ్బంది అటెండెన్స్‌పై పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం అన్ని రకాల సర్వేలపై మరింత ప్రగతి చూపాలని అటెండెన్స్ శాతం మరింత మెరుగు పరచవలెనని కోరారు. అంతేకాకుండా పీ4 సర్వేకి సంబంధించి గోడ పత్రికను ఆవిష్కరించడమైందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో పురుషోత్తం శివ కుమార్ ఏవో, మురళీకృష్ణ, ఈవో రాఘవేంద్ర, జూనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శులు, ఏవోలు పాల్గొన్నారు.

### ఫారం ఫాండ్ నిర్మాణాలతో భూగర్భ జలాలు పెంపు



**ఉదయగిరి, మేజర్ న్యూస్ :** రైతులు ఫారం ఫాండ్ నిర్మించుకోవడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించు కోవచ్చని ఎంపీడీఓ అప్పాజీ, ఏపీఓ శ్రీనివాసులు పేర్కొన్నారు.వారు శనివారం మండలంలోని శకునాల పల్లె గ్రామంలోని వ్యవసాయ పొలాల్లో నిర్మించనున్న ఫారంఫాండ్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నిర్మాణాలు ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి రైతు ఫారంఫాండ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలానికి 360 లక్ష్యం కాగా ఇప్పటికి 208కి ఎస్టిమేషన్లు వేశామన్నారు. ఉపాధి సిబ్బంది కేటాయించిన లక్ష్యాన్ని సాధించాలన్నారు.

# కసుమూరు రెసిడెన్సీ బాధితులకు న్యాయం చేయండి



**నెల్లూరు, మేజర్ న్యూస్ :** నెల్లూరు జిల్లా , వెంకటాచలం మండలం, పాలిచర్లపాడు గ్రామం లో ఎస్ ఎస్ఆర్ ఆర్కేడ్ ప్రైవేట్ లిమిటెడ్ కసుమూరు రెసిడెన్స్ బాధితులకు న్యాయం చేయాలని మల్లి శ్రీనివాసులు, తుమ్మ మునిరత్నం కోరారు. శనివారం నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కసుమూరు రెసిడెన్సీ వారి దగ్గర నుండి 2017 సంవత్సరము నుండి దశల వారిగా 326మంది ప్లాట్లు కొనుగోలు చేసేమన్నారు. ఈ ప్లాట్ నంబూరి శ్రీనివాసులు అనే వ్యక్తి వద్ద కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. ఎస్ఎస్ఆర్ ఆర్కేడ్ ప్రైవేట్ లిమిటెడ్ కసుమూరు రెసిడెన్సి అనే పేరుతో ప్లాట్లను 2017 వ సంవత్సరం నుండి దశలవారీగా ప్లాట్లను ప్రజలకు అమ్మడం జరిగింది. తదుపరి 2022 సంవత్సరంలో పెళ్లూరు పెంచలయ్య, రమణయ్య ,శ్రీహరి అనే వ్యక్తులు రియాల్టర్ దగ్గర కొనుగోలు చేసే ప్లాట్లను తమ 326 ప్లాట్లను దున్నేశారని ఆరోపించారు. మొత్తం 10 ఎకరాల 29 సెంట్లు భూమి ఉన్నట్లు బాధితులు తెలిపారు. తాము కూలి నాలి చేసి దాచుకున్న డబ్బుల తో రియాల్టర్ నంబూరు శ్రీనివాసులు దగ్గర కొనుగోలు చేయడం జరిగింది. కొనుగోలు చేసిన ప్లాట్‌లకు అన్ని సక్రమంగా ఉండడంవల్ల మార్ట్ గేజీ లోన్లు కూడా ఇవ్వడం జరిగింది. పొలం యజమానికి రియాల్టర్ కొంత డబ్బు చెల్లించకపోవడం వల్ల తాము నష్టపోయినట్లు పేర్కొన్నారు. ఈ విషయం మీద గ్రామం, మండలం, జిల్లాలోని అందరు అధికారులకు ఫిర్యాదు చేసిన న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసు వారికి ఫిర్యాదు చేసినప్పటికీ న్యాయం జరగలేదని వాపోయారు. ఈ విషయం మీద జిల్లా అధికారులు పరిశీలించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పలువురు బాధితులు పాల్గొన్నారు.

## ఖాజానగర్‌లో వీధిలైట్లు ఏర్పాటు చేసిన కమిషనర్



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్ న్యూస్ :** బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని ఖాజా నగర్ 7 వీధిలో వీధిలైట్లు లేకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి సమయంలో చిన్నారులు బయట తిరగాలంటే పాముల బెడదతో భయాందోళన చెందుతున్నారు. దీంతో స్థానిక టిడిపి నాయకుడు సుభాని సమస్యను నగర కమిషనర్ బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లారు. అధికారులతో మాట్లాడి వీధిలైట్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఆయనకి ధన్యవాదాలు తెలిపారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని దుండగులు తాళం పగలగొట్టి పదివేల రూపాయలు నగదు, పది తులాలు వెండి అపహరించిన సంఘటన వరికుంటపాడు మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ రఘునాథ్ తెలిపిన వివరాల ప్రకారం శనివారం మధ్యాహ్నం రెండు గంటలకి వారి ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళం పగులగొట్టి ఉంది. ఇంట్లో బీరువ పగలగొట్టి పదివేల రూపాయల నగదు , పది తులాలు వెండి ఇంట్లో చొరబడి గుర్తు తెలియని వ్యక్తులు అపహరించినట్లు తెలిపారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రఘునాథ్ తెలిపారు.

## ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్సీ టెక్నాలజీ ఉపయోగించుకోవాలి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ టెక్నాలజీని ఉపయోగించుకోవాలని మదీనా వాచ్ కంపెనీ అధినేత, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ ఎస్.కె ఇంతియాజ్ తెలిపారు. శనివారం రావుస్ కళాశాల విద్యార్థులతో జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ టెక్నాలజీ వల్ల కలిగి ఉపయోగాలు భవిష్యత్తును ముందుకు నడిపించేందుకు ఈ టెక్నాలజీ అన్ని విధాలుగా ఉపయోగపడుతుందని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రాహుస్ కాలేజ్ చైర్మన్ డాక్టర్ కోటేశ్వరరావు, మేనేజింగ్ డైరెక్టర్ శివ సకిత్ సీఈఓ శివారెడ్డి, ప్రిన్సిపల్ సుందర్‌తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు, అధిక వడ్డీలు వసూలు చేయడం చట్ట విరుద్ధం

**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం ఇందుకూరుపేట మండలం డేవిస్ పేట పంచాయతీ బాగా వారి పాలెం గ్రామంలోని డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ భవనం నందు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జడ్జీలు మాట్లాడుతూ.. బాల్య వివాహాలు చేయడం, అధిక వడ్డీలు వసూలు చేయడం,చట్ట విరుద్ధమని చెప్పి పలు అంశాలపై అవగాహన కల్పించారు.

## రెండు బైకుల ఢీ.. నలుగురికి గాయాలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** వేగంగా వెళ్తున్న బైకులు ఒకదానికొకటి ఢీకొనడంతో నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలోని గడ్డంవారిపల్లె సమీపంలో శనివారం జరిగింది. వివరాలిలా వున్నా, ఉదయగిరి పట్టణానికి చెందిన చాంద్ భాషా, మస్తాన్, కాలేషాలు బైక్‌పై మండలంలోని క్రిష్ణంపల్లెలోని వ్యవసాయ పొలంవద్దకు వెళున్నారు. వారి వెనుకనే పట్టణానికి చెందిన మస్తాన్ అనేవ్యక్తి మరో బైక్ పై అదేమార్గంలో వెళ్తున్నాడు. గడ్డంవారిపల్లె సమీపంలోకి వచ్చేసరికి అదుపు తప్పి ముందు వెళ్తున్న బైక్ను ఢీకొట్టారు. ఈ సంఘటనలో నలుగురు గాయపడ్డారు. స్థానికులు గమనించి 108 వాహనంలో చికిత్స నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## ఫోక్సో చట్టంపై అవగాహన



**కావలి, మేజర్‌న్యూస్ :** హైకోర్టు ఆదేశాల మేరకు కావలి పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో మండల న్యాయ సేవాధికార సమస్త ఆధ్వర్యంలో శనివారం చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సుధాకర్ స్పెషల్ మెజిస్ట్రేట్ పరుశురాం హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. బాలికలకు ఉన్న రక్షణ చట్టాలు హక్కులు గుడ్‌టచ్, బ్యాడ్ టచ్ వంటి వాటిపై అవగాహనను కల్పించారు. ప్రస్తుతం సమాజంలో మహిళలకు రక్షణ లేకుండా హింసలు పెరిగిపోతున్నాయని, కావున తక్షణమే చట్టాల పట్ల అవగాహన పెంచుకొని ఆత్మ రక్షణను పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే ప్రతి ఒక్క మహిళ తనకు తాను రక్షణ కోసం ప్రభుత్వం అందిస్తున్న ఈ చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మాలకొండ రెడ్డి, హెచ్‌ఎం శ్యామల ఉపాధ్యాయులు, బాలికలు పాల్గొన్నారు.

# పడి లేచే కెరటం కాంగ్రెస్ పార్టీ

**వింజమూరు, మేజర్ న్యూస్ :** పడి లేచే కెరటం లాంటిది కాంగ్రెస్ పార్టీ అని సుమారు రెండు శతాబ్దాలకు పైగా ఏర్పడిన పార్టీగా ఆవిర్భవించి ఉందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్ రెడ్డి తెలిపారు శనివారం వింజమూరులో నూతన మండల కన్వీనర్లతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఉదయగిరి నియోజకవర్గ కన్వీనర్ సోము అనిల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని జరిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం హామీలు ఇచ్చినటువంటి సూపర్ సిక్స్ పథకాలలో సూపర్ ఫోర్ మిగిలిపోయాయని వాటిని ఎప్పుడూ అమలు చేస్తారో కూడా తెలియని పరిస్థితి ఉందన్నారు గతంలో అందరూ కాంగ్రెస్ పార్టీలో నుండి పదవులు అనుభవించిన వారేనని తదుపరి తమ తమ అభిప్రాయాల మేరకు పార్టీని విడిపోయారని అయినంత మాత్రాన కాంగ్రెస్ పార్టీ కనుమరుగు అయ్యేది కాదని వారన్నారు ఇప్పటికీ పార్టీని నమ్ముకుని ఉన్న నాయకులు అందరూ ఉన్నారన్నారు ప్రస్తుతం పార్టీ జిల్లా కమిటీలతో పాటు మండల కమిటీలను కూడా ఏర్పాటు చేసి పార్టీకి పూర్వవైభవం తెస్తామని రానున్న ఎన్నికల్లో పార్టీ ఘన విజయం దిశగా నడిచేందుకు కృషి చేస్తారన్నారు ఉదయగిరి నియోజకవర్గం ప్రజలు ఎంతో తెలివైన వారిని ఆలోచనపరులని ఆయన అన్నారు అదేవిధంగా డిసిసి అధ్యక్షులు చేవూరు దేవ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నూతన ఉత్తేజాన్ని నెలకొల్పేందుకు కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని ఈ కమిటీలు గ్రామస్థాయి నుండి కమిటీలను వేసి కార్యకర్తలకు మమేకమై పనిచేస్తూ పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకొస్తామన్నారు కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ హయాంలోనే పేదలకు పక్కా ఇల్లు భూమి లేని నిరుపేదలకు భూ పంపిణీ జాతీయ బ్యాంకుల క్రమబద్ధీకరణ తదితర సంక్షేమ సంస్కరణను అమలుపరిచినటువంటి వ్యక్తిగా పేరుపొందారన్నారు ఎన్డీఏ ప్రభుత్వంలో అరాచక శక్తులను పోషిస్తున్నారని దేశ ఆస్తులను ఇద్దరు వ్యక్తుల చేతిలోకి మళ్లించి పాలన సాగిస్తున్నారన్నారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులను ప్రకటించింది డిసిసి అధ్యక్షులుగా చేవూరు దేవకుమార్ రెడ్డి ఉపాధ్యక్షులుగా ఎల్ సురేష్ మద్దూరు రాజగోపాల్ రెడ్డి బాల సుధాకర్లు జనరల్ సెక్రెటరీగా సత్తెనపల్లి బాలయ్య సెక్రటరీగా నాగరాజు రత్నారెడ్డిలను ప్రకటించారు అదేవిధంగా నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల అధ్యక్షులను ప్రకటించారు సీతారాంపురం హజరత్ బాబు ఉదయగిరి బాబురావు దుత్తలూరు వెంకటేశ్వర రెడ్డి వరికుంటపాడు ఓసి వింజమూరు జగదీశ్ రెడ్డి కలిగిరి బాలాజీ కొండాపురం విజయకుమార్ లను ప్రకటించి నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మోహన్, నరసింహులు, నియోజకవర్గంలోని కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు.

## వెలుగొండ సాధన సమితి సమావేశాన్ని జయప్రదం చేయండి

**ఉదయగిరి, మేజర్ న్యూస్ :** స్థానిక షాదిమంజిల్‌లో ఆదివారం నిర్వహించే వెలుగొండ సాధన సమితి సమావేశాన్ని జయప్రదం చేయాలని అధ్యక్షుడు డాక్టర్ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. శనివారం తన నివాసంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లో సాగు, తాగునీరు కరువై ప్రజలు పొట్ట చేతపట్టుకుని వలసబాట పడుతున్నారు. ఆ బాధలు తీరాలంటే వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయడంతోపాటు అంతర్భామైన పెద్దిరెడ్డిపల్లి, సీతారాంసాగర్ జలాశయాలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలను ఆదుకోవాలన్నారు. ప్రభుత్వం రూ.4 వేల కోట్లు కేటాయిస్తే ప్రాజెక్టులు పూర్తయి 5 లక్షల ఎకరాలకు సాగునీరు అందడంతోపాటు తాగునీటి కష్టాలు తీరి ఈ ప్రాంతం సస్యశ్యామలమవుతోందన్నారు. ఆయా ప్రాజెక్టుల పనులు పూర్తి చేసేందుకు ప్రతిఒక్కరు ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశానికి తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, సాగునీటి రంగ నిపుణులు పాల్గొంటారని, రైతులు, రైతు సంఘాల నాయకులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో జడ్పీ కో-ఆప్షన్ సభ్యులు తాజుద్దీన్, నాయకులు మాలకొండారెడ్డి. ఫద్స్ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారాలతో రాజకీయ పబ్బం

- ప్రసన్నా... దొంగ ముసుగు తొలగించు
- బడుగు బలహీనవర్గాలకు అన్యాయం చేసింది మీరే
- ఎస్టీ మహిళలతో బలవంతపు రాజీనామాలు చేయించింది మీరు కాదా
- రిజర్వేషన్లపై ప్రభుత్వం గెజిట్ ఇచ్చినట్లు ఆధారాలు ఉన్నాయా..
- వేమిరెడ్డి దంపతులపై విమర్శలు చేస్తే పుట్టగతులు ఉండవు
- టీడీపీ నాయకులు వంశీరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ముసుగు తొలగించాలని, వీరి చలపతిని అడ్డుపెట్టుకుని రాజకీయం చేస్తున్నారని టీడీపీ నాయకులు వంశీరెడ్డి ధ్వజమెత్తారు. వైసీపీ నాయకుడు వీరి చలపతి ప్రెస్‌మీట్‌లో చెప్పిన అబద్దాలను ఆయన ఎండగట్టారు. తప్పుడు ప్రచారాలతో రాజకీయ పబ్బం గడుపుతున్నారన్నారు. ఏఎంసీ పదవి ఎస్సీ రిజర్వేషన్ అంటూ మాట్లాడుతున్నారని, అసలు ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి ఆదేశాలు జారీ చేయలేదని చెప్పారు. ప్రభుత్వమే ఇప్పటివరకు ఎలాంటి గెజిట్ ఇవ్వకుంటే.. ప్రసన్నకుమార్‌రెడ్డి ఎందుకు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో ఎస్టీ మహిళల రిజర్వేషన్‌ను ఎలా దుర్వినియోగం చేశారో కోవూరు ప్రజలందరికీ తెలుసన్నారు. చందన, చెంచమ్మ అనే ఎస్టీ మహిళలతో బలవంతంగా వారి పదవులకు రాజీనామా చేయించిన ఘనత మీకే దక్కుతుందన్నారు. కనీసం సిగ్గు లేకుండా తప్పుడు ప్రచారాలు చేసే మీరా బడుగు, బలహీన వర్గాల గురించి మాట్లాడేది అని ధ్వజమెత్తారు. గత ఐదేళ్లలో అధికారంలో ఉన్నప్పుడు ప్రసన్న ఎస్సీ, ఎస్టీలకు ఎంతమాత్రం న్యాయం చేశారో చెప్పాలన్నారు. వేమిరెడ్డి దంపతులపై తప్పుడు ప్రచారాలు చేస్తే పుట్టగతులు ఉండవన్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజల సంతోషంగా ఉన్నారని, ఫౌండేషన్ ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు కనిపించడం లేదా అని అన్నారు. తాను జాబ్ కార్డు ద్వారా అక్రమాలు చేశారని చెప్పిస్తున్న ప్రసన్నకుమార్‌రెడ్డి.. దాని ద్వారా తాను ఒక్క రూపాయి లావాదేవీలు జరిగాయా అని ప్రశ్నించారు. ఎప్పుడో 2016లో వచ్చిన జాబ్ కార్డును ఇప్పుడు తీసుకువచ్చి రాజకీయ పబ్బం గడుపుకొనేందుకు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఇది బీపీఎల్ కుటుంబాలకు సంబంధించి ఇచ్చిన కార్డని, దీని ద్వారా అక్రమాలు జరిగితే దమ్ముంటే నిరూపించాలని సవాల్ విసిరారు. 2019 నుంచి 2024 వరకు వైసీపీ ప్రభుత్వమే అధికారంలో ఉందని, తప్పుడు కార్డు అయితే అప్పుడు ఎందుకు దీని మీద మీరు మాట్లాడలేదని ప్రశ్నించారు. కోవూరు నియోజకవర్గంలో తప్పుడు ఏం లేకపోవడంతో మాట్లాడటానికి ఏం లేక.. ఇలా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారా.. అన్నారు. తోక పత్రికల్లో తప్పుడు రాతలు రాయిస్తున్నారని చెప్పారు. వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా 2017 నుంచి వేమిరెడ్డి దంపతులు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, వైసీపీ హయాంలో కూడా వారు ప్రజా సేవ చేశారన్నారు.

ఇదే ప్రసన్న కుమార్ రెడ్డి.. వీపీఆర్ ఫౌండేషన్ తరఫున అనేక పనులు చేయించుకున్నారన్నారు. అలాంటిది వీపీఆర్ ఫౌండేషన్‌పై అభాంగాలు వేయడం సరైంది కాదన్నారు.

## కావలిలో కలవరం

# ఎవరీ.. డిప్యూటీ ఎమ్మెల్యే !



**కావలి, మేజర్‌న్యూస్ :**

కావలి పట్టణంలోనే కాకుండా నెల్లూరు జిల్లాలో 'డిప్యూటీ ఎమ్మెల్యే' అనే ఒక వార్త ప్రజల్లోనూ.. నాయకుల్లోనూ.. కలవరం పుట్టిస్తుంది. గత వైసీపీ ప్రభుత్వంలో షాడో ఎమ్మెల్యే అని, డిప్యూటీ సీఎంలను, డిప్యూటీ స్పీకర్లను చూశాం కానీ, కావలి నియోజకవర్గంలో కొత్తగా 'డిప్యూటీ ఎమ్మెల్యే' పుట్టుకొచ్చారు. ఈ విషయం కావలి పట్టణంలో అనేక ప్రాంతాలలో 'టీ'దుకాణాల దగ్గర నుండి ఎక్కడ ఇద్దరు ముగ్గురు కూడి మాట్లాడినా.. బజారుకూడళ్ల వరకు ఇదే వార్త ప్రజల్లో చర్చించుకోవడం, ఈ వార్త జిల్లాలోని సంచలనంగా మారడం విశేషం. ప్రతి రాష్ట్రంలోనూ డిప్యూటీ సీఎంలు, డిప్యూటీ స్పీకర్లు ఉంటారు కానీ, కావలి నియోజకవర్గానికి డిప్యూటీ ఎమ్మెల్యే ఎవరు.. ఏమిటి.. అని, కావలి నియోజకవర్గ ప్రజల్ని ఒకింత ఆశ్చర్యాన్ని కలిగించి ఔరా..! అని ప్రజలు అక్కడికి

### ప్రజల్లో జోరుగా సాగుతున్న చర్చ

వేడుకలకు వచ్చిన వారు ముక్కు మీద వేలేసుకోవడం ఆశ్చర్యానికి గురి చేసింది. కావలి పట్టణంలో ఒక ప్రముఖ రాజకీయ నాయకుని పుట్టినరోజు సందర్భంగా సాయంకాల వేళలో ఏఎం బేకరీ కూడలిలో ఉన్న సెల్ఫీ పాయింట్ దగ్గర తన పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అక్కడికి వచ్చిన నాయకులు, కార్యకర్తలు ఆ కేకు మీద రాసిన అక్షరాలను చూసి ఆశ్చర్యపోయారు. ఈ వార్త కావలిలో సంచరిస్తూ.. చివరికి ఎమ్మెల్యే చెవిన పడటం విశేషం. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తనను ఏమండీ డిప్యూటీ ఎమ్మెల్యే బాగున్నారా.. అని సంబోధించడం కూడా జరిగినట్లు విశ్వసనీయ సమాచారం. కావలి పట్టణంలోనే కాకుండా జిల్లాలోనే ఈ వార్త ప్రాథమిక మాధ్యమాలలో చక్కర్లు కొడుతూ ఉండడం ప్రతి ఒక్కరిని ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ కార్యక్రమానికి హాజరైన రాజకీయ నాయకులు, కార్యకర్తలు వేడుకలను చూసి తమలో తాము డిప్యూటీ సీఎంలు, షాడో ఎమ్మెల్యేలు ఉంటారు కానీ ఇదేందయా.. డిప్యూటీ ఎమ్మెల్యే అని వాడుక భాషలో మాట్లాడుకోవడం విశేషం.

# దంత సంరక్షణపై అవగాహనా సదస్సు



**ఉదయగిరి, మేజర్ న్యూస్ :** స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ప్రపంచ దంత ఆరోగ్య దినోత్సప సందర్భంగా దంత వైద్యాధికారిణి అనీస్ సల్మా దంత సంరక్షణపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దంత సంరక్షణ విషయంలో ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఆహారాన్ని పూర్తిగా నమిలి మింగాలన్నారు. దంతాల్లో ఆహార పదార్థాల్లోని వ్యర్థాలు వుండకుండా చూసుకోవాలన్నారు. ప్రతి రోజు దంతాలను శుభ్రపరచుకోవాలన్నారు. చిన్నపాటి నొప్పి చేసినా వెంటనే దంత వైదులను సంప్రదించాలన్నారు. అనవసరమైన మందులు కొనుగోలు చేసి మింగి ఆరోగ్యాన్ని పాడు చేసుకోపద్దన్నారు. వైద్యశాల్లో దంతసేవలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైద్యులు సిధూర, సిప్రారాహీ తదితరులు పాల్గొన్నారు.

### ధాన్యం సేకరణలో రైతుల పట్ల

# ఎలాంటి వివక్ష చూపవద్దు

### ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. విడవలూరు మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘ ఆధ్వర్యంలో ధాన్య సేకరణ కేంద్రాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం అమ్ముకోవడంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస గిట్టుబాటు ధరగా రూ.19,720లు అందుతున్నాయా.. లేదా.. అని వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. పెద్ద రైతుల నుంచి ధాన్య సేకరణకు మొగ్గు చూపుతున్న అధికారులు చిన్న, సన్నకారు రైతులను పట్టించుకోవడం లేదన్న రైతుల ఆవేదనపై స్పందించారు. ధాన్యం సేకరణలో రైతుల పట్ల ఎలాంటి వివక్ష చూపవద్దని అధికారులను ఆదేశించారు. ధాన్యం మిల్లులకు తరలించేందుకు లారీల కొరత గురించి రైతులు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దృష్టికి తేవడంతో వెంటనే జాయింట్ కలెక్టర్‌తో ఫోన్లో మాట్లాడారు. ఇప్పటికే 32 మిల్లర్లతో ధాన్య సేకరణకు సంబంధించి ఒప్పందం కుదిరి ఉందని అవసరమైతే ప్రకాశం, బాపట్ల పరిధిలోని మిల్లర్లను ధాన్య సేకరణ చేసేలా అధికారులు సమాయత్తం చేస్తున్నారన్నారు. రైతులకు న్యాయం చేసే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌లతో చర్చించిన విషయాన్ని రైతులకు వివరించారు. గిట్టుబాటు ధరపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆమె ఎక్కడైనా అధికారులు సహకరించకపోతే తన దృష్టికి తేవాలన్నారు. కార్యక్రమంలో పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, టీడీపీ నాయకులు చెముకుల కృష్ణ చైతన్య, బెజవాడ వంశీ కృష్ణారెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి, మాతూరు శ్రీనివాసులు రెడ్డి, పురంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వీఎస్‌యూ ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్

# తేజస్వికి రాష్ట్రస్థాయి గౌరవం

### గవర్నర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కాకుటూరు గ్రామంలోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ తేజస్వి ప్రతిభా పూర్వక సేవలకు గౌరవప్రదమైన గుర్తింపు లభించింది. ఈ ఏడాది జనవరి 26న జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రతినిధ్యం వహించినందుకు రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా ఆమె ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ ఘనతపై విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేస్తూ.. "తేజస్వి విజయం విశ్వవిద్యాలయానికి గర్వకారణం. ఇది వి.ఎస్.యూ ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ల ప్రతిభ, కృషి, నిబద్ధతకు నిదర్శనం" అన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత మాట్లాడుతూ.. "ఈ ఘనత ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకం" అని అభిప్రాయపడ్డారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ, ఎన్‌ఎస్ ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఉదయ శంకర్ అల్లం, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ విద్యప్రభాకర్, డాక్టర్ ఎస్.బి.సాయినాద్, డాక్టర్ బి.వి.సుబ్బారెడ్డి సహా అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు తేజస్వికి శుభాకాంక్షలు తెలియజేశారు. తేజస్వి సాధించిన ఈ ఘనత, భవిష్యత్ ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లకు ప్రేరణగా నిలవనుంది.

